పత్రికా ప్రకటన                                                                                    కాకినాడ , 03-12-2020.

దివ్యాంగుల లో ఉన్న ప్రతిభ, ప్రత్యేక నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ (సంక్షేమం) జి. రాజకుమారి పేర్కొన్నారు.

గురువారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ వారు రూపొందించిన పోస్టర్ను జేసి రాజకుమారి విడుదల చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ ఉన్న విధంగానే దివ్యంగుల లోనూ ప్రతిభ, ప్రత్యేక నైపుణ్యాలు ఉంటాయన్నారు. వాటిని గుర్తించి ప్రోత్సహించడం అందరి కర్తవ్యమని ఆమె తెలిపారు. దివ్యాంగులను ప్రోత్సహించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. దివ్యాంగులకు అవగాహన కల్పించే విధంగా రూపొందించిన ఈ పోస్టర్ను జిల్లాలో అన్ని గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శించే విధంగా చర్యలు తీసుకోవాలని జేసి రాజకుమారి అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సహాయ సంచాలకులు వి.కామరాజు, సాంఘిక సంక్షేమ శాఖ జేడి జె.రంగ లక్ష్మీదేవి, ఉమ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి కె నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ జారీ )